రాజ్యమేలుతున్న చీకటి పాలన

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందే..
- బీజేపీ, కాంగ్రెస్ పాలనలో దళితులకు రక్షణ కరువు
- అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి
- బీజేపీ రాష్ట్ర కార్యాలయ ముట్టడిలో మాల నాయకుల అరెస్టు దారుణం
- నిరసన తెలిపే హక్కును బీజేపీ కాల రాస్తుంది
- నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు
- అమిత్ షా క్షమాపణ చెప్పే వరకు పోరాటం
- మాలల ఐక్య వేదిక అధ్యక్షులు బేర బాల కిషన్

కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించిన మాల సంఘాల నాయకులను పరామర్శించిన బేర బాలకిషన్, చిత్రంలో తదితరులు

బడంగ్‌పేట, జనవరి 6: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యసభలో అవమానించిన కేంద్ర హోం శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మాలల ఐక్య వేదిక అధ్యక్షులు బేర బాల కిషన్ డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న బీజేపీ కార్యాలయం ముట్టడికి పోయిన మాల జేఏసీ సంఘాల నాయకులు నిర్బంధించడం దారుణమన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, చెరుకు రాంచందర్ మరి కొంత మందిని అరెస్టు చేసి కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడాన్ని ఆయన ఖండించారు. కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌లో వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బేర బాలకిషన్ మాట్లాడుతూ, కేంద్రంలో, రాష్ట్రంలో చీకటి పాలన నడుస్తుందని ఆయన ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరసన తెలిపే స్వేచ్ఛను హరిస్తుందని ఆయన మండి పడ్డారు. దళితులను విడదీసే కుట్రలు బీజేపీ చేస్తుందన్నారు. దేశం ముక్కలు కావొద్దు. కానీ, కులాలు ముక్కలు కావాలన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పదవిలోకి వచ్చిన అమిత్ షాకు పదవిలో కొనసాగే హక్కులేదన్నారు. దళితులు అన్నా.., అంబేద్కర్ అన్నా.., రాజ్యాంగం అన్నా... బీజేపీ నాయకులకు గౌరవం లేదన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ దొందూ దొందే అన్నారు. కేంద్రం అమలు పరిచే విధానాలనే రాష్ట్రం సైతం అనుసరిస్తుందన్నారు. బీజేపీకి రేవంత్ రెడ్డికి చీకటి ఒప్పందం ఉందన్నారు. దళితుల విచ్ఛిన్నానికి రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ మాలలను అణచి వేస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులపై కత్తి పెడుతున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా? అని అన్నారు. వివిధ జిల్లాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేసిన మాల నాయకులను, కార్యకర్తలను బే షరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్పొరేటర్ సుజాతకు సమస్యలు వివరిస్తున్న శ్రీరమణ కాలనీ నాయకులు

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

▶▶| హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

వనస్థలిపురం, జనవరి 6: కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శ్రీరమణ కాలనీ ఫేజ్-1 సంక్షేమ సంఘం నాయకులు సోమవారం కార్పొరేటర్‌ను కలిసి కాలనీ సమస్యలు వివరించారు. అనంతరం, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఆమెకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంతోష్, బాలాజీ, రాజిరెడ్డి, సుధాకర్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎస్సీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

▶▶| సీఎస్సీ జిల్లా మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి

వనస్థలిపురం, జనవరి 6: కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా అందిస్తున్న ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీఎస్సీ జిల్లా మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి కోరారు. వనస్థలిపురంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. సీఎస్సీ ద్వారా ఇన్స్యూరెన్స్, లోన్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్కువ పత్రాలతో లోన్లు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. మహేంద్ర ఫైనాన్స్ ద్వారా హోమ్, వెహికిల్ లోన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పీఎం విశ్వకర్మ, పాన్ కార్డు, పాస్ పోర్టు సేవలను అందిస్తున్నామన్నారు. ప్రజలు సీఎస్ఎస్సీ సెంటర్లను సంప్రదించి తమ సేవలను అతి తక్కువ ఖర్చుతో పొందాలని సూచించారు. పూర్తి వివరాలు, సమాచారం కోసం ఫోన్ నం. 72177 38085లో సంప్రదించాలని సూచించారు.

రంగారెడ్డి జిల్లా మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గుప్త

జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణం చేస్తున్న శ్రీనివాస్ గుప్తా

బడంగ్‌పేట, జనవరి 6: రంగారెడ్డి జిల్లా మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శిగా తెరటిపల్లి శ్రీనివాస్ గుప్త నియమితులయ్యారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. మొదటి నుంచి శ్రీనివాస్ గుప్త సంఘం నిర్మాణంలో క్రీయాశీలకంగా పనిచేయడం ద్వారానే రాష్ట్ర నాయకత్వం గుర్తించి పదవి అప్పగించినట్టు లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో సంఘాన్ని బలోపేతం చేయడం, బాలాపూర్ మండల స్థాయిలో సంఘాన్ని విస్తరించడంలో శ్రీనివాస్ కీలక పాత్ర పోషించడం, తద్వార జిల్లా స్థాయిలో స్థానం కల్పించారన్నారు. తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు శ్రీనివాస్ గుప్త కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా స్థాయిలో ఆర్యవైశ్య మహాసభను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. సంఘంలో ఉన్న వారందరిని సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీనివాస్ గుప్త అన్నారు.

విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి

ముద్దగౌని రామ్మోహన్ గౌడ్

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల డైరీని ప్రారంభిస్తున్న రామ్మోహన్ గౌడ్ తదితరులు

వనస్థలిపురం, జనవరి 6: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన 2005 డైరీని సోమవారం వనస్థలిపురంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత కార్మికుల సమస్యలను రాష్ట్ర రవాణా మంత్రి పొన్న ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. తమ హక్కులు, సౌకర్యాలు సాధించుకునేందుకు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు బుచ్చిరెడ్డి, యాదగిరి, స్వామి, రామచంద్ర గౌడ్, వీరాస్వామి, నరసింహా, సుబ్బారావు, సత్యం, యూసఫ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులు మన సంప్రదాయానికి ప్రతీక

బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జనవరి 6: వాకిళ్లలో ముగ్గులు వేయడం మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. వీరాంజనేయ కాలనీలో సోమవారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు ఆయన హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఎంతో చక్కగా ముగ్గులు వేశారన్నారు. కాలనీలో ఉన్న సమస్యలను సంక్షేమ సంఘం నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారని, దశల వారీగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, రమయ్య, బాషా, సుధాకర్‌రావు, రమేశ్, శంకరయ్య, రెహమాన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

విద్యార్థుల సృజనను వెలికి తీయాల్సింది ఉపాధ్యాయులే

- బట్టీ చదువులకు స్వస్తి చెప్పండి.. పుస్తకాలు చదివితేనే సత్ఫలితాలు
- శ్లోకా స్కూల్ వార్షికోత్సవంలో చైర్మన్ పట్లోరి కృష్ణారెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

బడంగ్‌పేట, జనవరి 6: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని శ్లోకా స్కూల్ చైర్మన్ పట్లోరి కృష్ణారెడ్డి తెలిపారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఉన్న శ్లోకా స్కూల్ వార్షిక వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పుస్తకాలను అనుసరిస్తున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగడానికి క్రమ శిక్షణ ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థి రోజు వారి పఠనం, అధ్యాపకులు బోధించిన పాఠ్యాంశాలను పునః పరిశీలనం ద్వారా జీవితంలో అనుకున్న గమ్యానికి చేరుతారన్నారు. జన్మనిచ్చే తల్లిదండ్రులు, విద్య నేర్పిన గురువుల మాటలను విద్యార్థులు వినాలన్నారు. ఉపాధ్యాయులు, పెద్దల పట్ల విద్యార్థులు గౌరవ మర్యాదలతో మసలుకోవాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు బట్టి చదువులకు స్వస్తి చెప్పి పుస్తకాలు చదవాలన్నారు. కష్టపడి చదువుకున్నప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. గతంలో విద్యార్థులు పుస్తకాలు బాగా చదివే గుర్తు చేశారు. పుస్తక పఠనంపై రోజు రోజుకు పట్టు సడిలిపోతుందన్నారు. విద్యార్థులు గైడ్స్‌పై ఆధారపడకుండా పుస్తకాలను చదివితే అనుకున్న దాని కన్నా మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో శ్లోకా స్కూల్ డైరెక్టర్ వెడెరి అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట మాజీ వీసీ చిగిరింతకు మాతృ వియోగం

చిగిరింత సరోజమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

బడంగ్‌పేట, జనవరి 6: బడంగ్‌పేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డికి మాతృమూర్తి మృతి చెందారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుత మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డికి సరోజమ్మ అత్త కావడం గమనార్హం. ఈ విషాదకర సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు వారి కుటుంబానికి సంతాపం ప్రకటిస్తూ, సరోజమ్మకు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె అంతిమ యాత్రలో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

సంక్షేమాలను పేదలు ఉయోగించుకోవాలి

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ పారా వాలంటీర్ సత్యనారాయణ రాజు

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సత్యనారాయణ రాజు తదితరులు

సైదాబాద్, జనవరి 6: పేదరికంతో బాధపడుతున్న నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదరిక నిర్మూలన సంక్షేమ పథకాల (ఎన్ఏఎల్ఎస్ఏ-2015)ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లీగల్ పారా వాలంటీర్ పి.సత్యనారాయణ రాజు అన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో పేదలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బలహీన వర్గాలు, పేదలకు అందిస్తున్న ఆరోగ్య, విద్య, మౌలిక సదుపాయాలపై అవగాహన కల్పించటం ద్వారానే సద్వినియోగం చేసుకోవటం జరగుతుందన్నారు.

వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

మన్సూరాబాద్, జనవరి 6: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆదిత్యనగర్ కాలనీలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ టి. మోహన్ రెడ్డి తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉదయం 5:30 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శింకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా క్యూలైన్లు పాటించే విధంగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ నెల 13న ఆలయ ప్రాంగణంలో శ్రీ గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

పేదలకు మేలు.. ఉచిత వైద్య శిబిరాలు

- మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్యులతో మాట్లాడుతున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, చిత్రంలో తదితరులు

మలక్‌పేట, జనవరి 6: ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేకూరుస్తాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. పాత మలక్‌పేట డివిజన్ శంకరనగర్‌లోని మసీదు యే షెహజాది బేగం వద్ద ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన డివిజన్ అధ్యక్షుడు షఫీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వేల రూపాయలు ఖర్చుపెట్టి ఖరీదైన వైద్యాన్ని పొందలేని పేదలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందేలా మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని అన్నారు. ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహించటం ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేదలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటారని, అలాంటి వారికి మెరుగైన వైద్యం అందించేలా మానవత్వంతో ముందుకు రావాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో హాజరవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ముమ్ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించేలా అన్ని విధాలా ప్రోత్సహిస్తామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీపీ, షుగర్, మోకాలి నొప్పులు, రుమాటిక్ నొప్పులు, అలెర్జీ, ఎసిడిటీ, దగ్గు, జలుబు, సాధారణ మహిళల సమస్యలు, మూత్ర పిండాల సమస్యలు, ఉబ్బసం వంటి అనారోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారం సక్రమంగా పంపిణీ చేయాలి: అరుణా రవీందర్ రెడ్డి

గర్భిణులకు పోషకాహారం ప్యాకెట్లను అందిస్తున్న కార్పొరేటర్ అరుణారవీందర్ రెడ్డి

సైదాబాద్, జనవరి 6: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందుతున్న ఆహారం, తదితర సౌకర్యాలను సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. డివిజన్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి వసతులు, బాలామృతం పంపిణీలను పరిశీంచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలు, బాల బాలికలకు సరైన సౌకర్యాలను కల్పించాలన్నారు. గాంధీనగర్, ఎస్టీ బస్తీలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించి, పోషకాహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సీడీపీవో పావని, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

యూకో బ్యాంక్ సీఎం జోగేశ్ చంద్ర నాయక్

ఖాతాదారులకు వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న బ్యాంక్ చీఫ్ మేనేజర్ జోగేశ్ చంద్ర నాయక్, మురళీ తదితరులు

సైదాబాద్, జనవరి 6: యూకో బ్యాంక్ 83వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మలక్‌పేట సూపర్‌బజార్‌లోని యూకో బ్యాంక్‌లో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని బ్యాంక్ చీఫ్ మేనేజర్ జోగేశ్ చంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాతాదారులకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించటంతో పాటు వారికి ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆరోగ్యపరమైన సమస్యలను వైద్యులతో చూపించుకోవటం జరిగిందన్నారు. యూకో బ్యాంక్ సువిధ జీతం ఖాతా, మహిళా వినియోగదారుల కోసం గులాబీ బాస్కెట్, ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలు, గృహ రుణాలు, కారు రుణాలు, బంగారు రుణాలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలను అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో మోహన్ డయాబెటిస్ సెంటర్, మాక్సీ విజన్, లవంగం డెంటల్ హాస్పిటల్ వైద్యులు పాల్గొని నేత్ర, దంత వైద్య పరీక్షలతో పాటు బీపీ, షుగర్ వంటి రక్త పరీక్షలను సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ మేనేజర్ మురళీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that our clients **Mr. MOHAMMED IBRAHIM KHALEEL,** S/o. MOHAMMED KHAJA, R/o. H.No. 17-2-898/A/2/1/A, Rain Bazar, Yakutpura, Hyderabad, T.G. and (2) two others, have intending to purchase the House bearing Municipal No. **16-2-751/B/29,** PTIN No. 1041619877 on **Plot No. 4,** in Survey Nos. **38/P and 39/P,** admeasuring **290.00 Square Yards,** situated at Karan Bagh, Saidabad, Hyd., T.G. from its lawful owner **Smt. KOTHA HIMA BINDU alias MONDEDDULA HIMA BINDU,** W/o. MONDEDDULA AMAR BINDU alias MONDEDDULA HIMA BINDU, Aged about 42 years, Occupation: Housewife, R/o. Plot No. 26, Engineer's Colony, Chintalkunta Check Post, L.B. Nagar, Hyderabad-500 074, T.G. and paid substantial amount.

If any person/s have got any right, title or interest in respect of the above said property may contact the undersigned with all Documents within (3) Days from the Date of this PUBLICATION, failing which our client shall conclude the transaction by getting a Registered Sale Deed in his favor or his Nominees and no claim/s whatsoever shall be entertained thereafter.

MOHAMMED RIYAZAT ALI, Advocate
Office At: 17-1-182/23/1/C,
CRIDA Road, Santosh Nagar,
Hyderabad-500 059, Telangana State,
Cell: 9985859134 & 9032312111.